www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం 28, ఆగస్టు 2024 పేజీలు : 4

## శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి




- మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి
- సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు
- వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : పోలీస్ కమిషనర్ శ్రీ ఎం శ్రీనివాస్ ఐపిఎస్

వివరాలు 4లో



# భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి



2లో..

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింప్రభుత్వగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ రెవెన్యూ, హౌజింగ్ అధికారులతో రెవెన్యూ, హౌజింగ్ పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యత మనపై ఉందన్నారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి, ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ, ప్రభుత్వ భవిష్యత్ అవసరాలకు, పరిశ్రమలు, అభివృద్ధి కి స్థలాలు ఎంతో అవసరమన్నారు. రఘునాధపాలెం మండలంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాల నియంత్రణ కు పకడ్బంది చర్యలు తీసుకోవాలని అన్నారు. మైనింగ్, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని అక్రమ మైనింగ్ కి అడ్డుకట్ట వేయాలన్నారు. ఖమ్మం అర్బన్ మండలం గోళ్లపాడు చానల్ పై ఆక్రమణల తొలగింపుపై చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ జీవో 58, 59 లపై న్యాయబద్ధంగా లేని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి స్థలాలను స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ ఏర్పాటు, రక్షణ చర్యలు చేయాలన్నారు.

● ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్)

## డీసీఎంలో అక్రమంగా తరలిస్తున్న

# గోవుల పట్టివేత

కరీంనగర్, తిమ్మాపూర్ (అక్షరం న్యూస్ ): తిమ్మాపూర్ మండలం రేణికుంట సమీపంలో సోమవారం రాత్రి డీసీఎం వ్యాన్ లో అక్రమంగా కబేలాలకు తరలిస్తున్న 47 గోవులను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.ఇందులో దాదాపు మిగతా2 లో..






## ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల బోధన

# మెరుగుపరచాలి

- అందుకు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

2లో

ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు బోధన మెరుగుపరచడానికి ప్రణాళికాబద్ద చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులు, ఇంగ్లీష్ మాధ్యమ ఉపాధ్యాయులతో ఇంగ్లీష్ బోధనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన మెరుగుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో అర గంట క్రీడలకు అన్ని తరగతుల వారికి, అరగంట ఇంగ్లీష్ బోధన ఎంపిక చేసిన తరగతుల వారికి తప్పక ప్రతిరోజు కేటాయించాలని, ఈ దిశగా రోజువారి టైం టేబుల్ రూపకల్పన చేయాలని అన్నారు. తరగతిలో సంభాషణ పూర్తిగా ఇంగ్లీష్ లో జరిగేలా చూడాలన్నారు.



## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- నీటిని నిల్వ ఉంచకూడదు
- ఆస్పత్రిలో మందుల కొరత రానివ్వొద్దు
- నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

2లో

మెదక్ బ్యూరో /నర్సాపూర్ (అక్షరం న్యూస్): మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి , వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్పత్రిలో రోగుల తో మాట్లాడారు....ఎక్కడ నుంచి వచ్చారు? ఎన్ని రోజులు నుంచి హాస్పిటల్ లో ఉంటున్నారు? ఏం జబ్బు వచ్చింది ? ఏం మందులు వాడుతున్నారు? ఇంక ఎన్ని రోజులు వైద్యులు ఉండమంటున్నారు. అంటూ ప్రతి రోగి దగ్గరికి వెళ్లి పలకరించారు. వైద్య సేవలు ఎలా అందుతున్నావి, హాస్పిటల్లో ఏదైనా సమస్యగా ఉందా? అంటూ అన్ని వార్డులో ఉన్న రోగులను వివరాల అడిగి తెలుసుకున్నారు.

# భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)





రోడ్డు ఆక్రమణలు, అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్నచోట ప్రత్యామ్నాయ స్థలం చూపాలన్నారు. రోడ్ల విస్తరణ పై దృష్టి పెట్టాలన్నారు. ఎన్ఎస్పీ భూములకు సంబంధించి చట్టబద్ధంగా స్థలాల పంపిణీ, ఆక్రమణలపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. చెరువులు, కాల్వల స్థలాల పరిరక్షణ చేయాలన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద ఏరోజుకారోజు తడి, పొడిచెత్త వేరుచేయడం, డిస్పోజ్ చేయడం జరగాలన్నారు. రహదారుల కిరువైపుల మొక్కలు నాటేటప్పుడు, విస్తరణ, కరంట్ లైన్లను దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్ అవసరాల మేరకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాల కల్పన కు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. నిర్మాణం చేపట్టిన అన్ని డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించి, అధికారులు అన్ని కాలనీలు సందర్శించి, నిర్మాణ పనుల పరిస్థితి ని తనిఖీ చేయాలన్నారు. ప్రారంభించిన ఇండ్లు పునాది, లెంటల్, స్లాబు వరకు, తుది దశలో ఉన్న ఇండ్ల పరిస్థితి వారీగా సమగ్ర నివేదిక సమర్పించాలని, ఇండ్ల నిర్మాణం పూర్తిచేసి, లబ్ధిదారులకు అందజేయడానికి అవసరమైన నిధుల వివరాలు సమర్పించాలని మంత్రి అన్నారు.

సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గుర్తించిన స్థలాల పరిరక్షణకు ఫెన్సింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. వివిధ దశల్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితిపై అధికారులు నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, డిఆర్వో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ తానాజీ, ఇరిగేషన్ ఇఇ అ-నన్య, హౌజింగ్ ఇఇ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)



మెడికల్ స్టోర్ రూమును పరిశీలించి సిబ్బందిని మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. జిల్లాలో కేవలం మూడు తీవ్ర జ్వర కేసులు మాత్రమే ఉన్నాయని, అవి కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

గుంతలలో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి అని ఆయన అన్నారు.నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రూడ్ ఆయిల్ ను చల్లడం ద్వారా దోమలను నివారించవచ్చని ఆయన చెప్పారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా, పరిశుభ్రంగా ఉంచుకోవలాన్నారు. ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ కప్పులు, ఇతర నీటి నిలువలు గల చిన్న పాత్రలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు.

వారానికి ఒక సారి నీటి పాత్రలను శుభ్రపరచి నీటిని నింపుకోవాలనీ, ఇండ్ల లో వాడే కూలర్స్, ఫ్రిజ్, ఏ సీ లలో నీరు నిల్వ లేకుండా ఎపటికప్పుడు శుభ్రపరచుకొని జాగ్రత్త పడలాన్నారు. నిల్వ ఉన్న నీటిలో లార్వాను గుర్తించి ఇలాంటి వాటివల్ల సీజనల్ వ్యాధులు వస్తాయని ఇలాంటి వాటిని నిర్మూలించాలని అధికారులకు సూచించారు.జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాడుబడిన బావులను, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలని, మలేరియా, డెంగీ టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు.

వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు.

ఈకార్యక్రమంలో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల బోధన మెరుగుపరచాలి

(మొదటి పేజీ తరువాయి)




ప్రతి విద్యార్థి, గ్రామర్ దోషాలున్న ఇంగ్లీష్ లో మాట్లాడగలిగేలా ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. తెలుగు మీడియం చదివి, తెలుగు ప్రాధాన్యతతో ఉన్న ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ పై పట్టు కలిగేలా శిక్షణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులు తదితర వాటిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి, ఇంగ్లీష్ మాధ్యమంలో విద్యార్థులను తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలకు సరఫరా చేసిన ఐఎఫ్పి ప్యానెళ్లను ఇంగ్లీష్ పై పిల్లలకు ఉత్సాహం కలిగేలా మంచి కంటెంట్ గల గేయాలు, చిత్రాలు ప్రదర్శించి వారి దృష్టిని ఇంగ్లీష్ పై మళ్లేలా చూడాలన్నారు. నియోజకవర్గానికి ఒక పాఠశాలను ఎంపికచేసి, ప్రయోగాత్మకంగా ఒక ఇంగ్లీష్ ల్యాబ్ ఏర్పాటుచేయాలని ఆయన తెలిపారు. విద్యార్థుల్లో నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. భాష అనేది ఒక ఆయుధమని, ఈ దిశగా ఇంగ్లీష్ భాష పిల్లలు నేర్చుకోవాలనే ఆకాంక్ష కలిగేలా ఉపాధ్యాయులు చూడాలని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఏఎంఓ జి. రవి, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జగదీష్, రామనాధం, వసంత, ఎస్. రవి తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎంలో అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)



పది ఆవులు మరణించగా మరో 15 ఆవులు తీవ్ర అస్వస్థతకు గురి అయ్యి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి.వీటిని వెంటనే స్థానిక గోశాలకు తరలించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న గోవులకు పశువుల వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించి కాపాడగలిగారు.మరో 10 ఆవులు తీవ్ర అస్వస్థతకు గురి అయ్యి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నవి.ఘటన స్థలాన్ని పరిశీలించిన గోరక్ష సభ్యులు వెంటనే స్పందించి ఆవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా గో సంరక్షక్ ప్రముఖ్ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో ట్రక్కులో అధిక సంఖ్యలో ఆవులను బంధించి తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రతి నిత్యం కొన్ని వందల ఆవులు, పశువులు తెలంగాణ లోని వివిధ జిల్లాల నుండి హైదరాబాదుతో పాటు ఇతర రాష్ట్రాలకు యదేచ్ఛగా తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గోరక్ష చట్టం ప్రకారం ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం పశువుల అక్రమ తరలింపు పై ప్రత్యేక దృష్టి పెట్టి ఆవులను ఎంతైనా కాపాడ వలసిన అవసరం ఉందని అన్నారు.అన్ని జిల్లాల పోలీసు అధికారులు గోరక్షణకై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గోసంత తిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.గోవులను రక్షించిన పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభాకర్ రెడ్డికి మంత్రి పొంగులేటి అభినందనలు..



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 27( అక్షరంన్యూస్) ఖమ్మం : పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పెసర ప్రభాకర్ రెడ్డి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికవ్వడం పట్ల తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం , సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సమాజానికి, పాఠశాల విద్యార్థులకు ప్రభాకర్ రెడ్డి అందిస్తున్న సేవలను కొనియాడారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం నుంచి ఉత్తమ ఉపాధ్యాయుడు ఎంపికవ్వడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమం

**- రైతులకు వీడియో కాన్ఫరెన్స్**
**-రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా**
**-పంటల సాగుపై మెలకువలు వివరణ**



**చొప్పదండి /కరీంనగర్, ఆగస్టు 27 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణం లోని రైతు వేదిక లో మంగళవారం రోజున వ్యవసాయ శాఖ కమీషనరేట్,ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో రైతుల కు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల పైన రైతులకు శాస్త్రవేత్తల ద్వారా రైతులకు పంటల సాగు మెలుకవలు,ఎరువుల యాజమాన్యం పద్ధతులను వివరించారు.

## ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం భూమి పూజ



**కరీంనగర్/చిగురుమామిడి/ ఆగస్టు27(అక్షరం న్యూస్):** చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఓపెన్ జిమ్ సెంటర్ మంజూరైనట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి తెలిపారు. మంగళవారం భూమి పూజ చేసి ఓపెన్ జిమ్ సెంటర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ డి ఎఫ్ నిధులతో ఓపెన్ జిమ్ సెంటర్ ఏర్పాటు కోసం రూ.5 లక్షలు ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే ఉద్దేశంతో గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేస్తున్నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చింతపూల నరేందర్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ బండ రాజశేఖర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వినుకొండ వెంకటరమణ, స్పోర్ట్స్ అథారిటీ కమిటీ వెన్న రాజు, మహేందర్, పుల్లూరి రాజు, డాక్టర్ రాజేందర్, చింతపూల సాయన్న, బుర్ర లక్ష్మణ్, రాజయ్య, అందే సురేష్, విష్ణుమాచారి, కున సంపత్ కుమార్, అనిల్, ప్రశాంత్, పరశురాములు, సురేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# కవితకు సుప్రీం కోర్టులో బెయిల్ మంజూరు పై హర్షం





**-హర్షం వ్యక్తం చేస్తూ కట్టమైసమ్మకు మొక్కులు చెల్లింపులు**
**-బెయిల్ మంజూరు పై కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టు**
**-బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్**

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఆగస్టు 27 (అక్షరం న్యూస్):** తెలంగాణ ఉద్యమ నేత ఎమ్మెల్సీ కవిత కు సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ సిరిసిల్ల పాత బస్టాండ్ లోని కట్ట మైసమ్మకు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో మొక్కులు చెల్లించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు పండగ దినమని అన్నారు. కవితపై అన్యాయంగా అక్రమంగా కేసులు పెట్టిన ఈడి, సిబిఐ ని సుప్రీం కోర్టులో ఎదుర్కొని 164 రోజులు జైలు జీవితాన్ని అనుభవించేలా చేసి కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ని కెసిఆర్ ను లేకుండా చేద్దామని ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసి అనగదొక్కాలని చూసిన చివరకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చెప్పినట్లుగానే కవిత కడిగిన ముత్యంల జైలు నుండి బయటికు వచ్చిందని అన్నారు. ఇలాంటి కేసులు బెదిరింపులు ఇబ్బందులు తెలంగాణ ఉద్యమంలోనే కవిత చూశారని అన్నారు. 100 కోట్ల మనీ లాండరింగ్ జరిగిందని అక్రమంగా అరెస్టు చేసి 493 మందిని విచారించి 50వేల పైగా పత్రాలను సమర్పించిన ఆ ఆరోపణను ఏమాత్రం రుజువు చేయలేకపోయాయని చివరికి ధర్మమే గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు. కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడం కేంద్ర ప్రభుత్వానికి చెంప పెట్టని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టి శ్రీనివాస్, కోడం వెంకటేష్, వావిలాల సాయి, శ్రీనివాస్, మూడం సాయి, కోడి రోహిత్ సాయి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ స్కీం ద్వారా పట్టణప్రజలకు స్వచ్ఛమైన నీటి సరఫరా

**- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే: మదన్ మోహన్ రావు**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 27/అక్ష రంన్యూస్:**



అమృత్ స్కీం ద్వారా ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని పట్టణ ప్రజలకు స్వ చ్ఛమైన త్రాగునీరు అందిస్తామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అన్నారు మం గళవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణ లో 35 కోట్ల రూపాయలతో అమృత్ 2-0 స్కీం ద్వారా నీటి సరఫరా పనులకు ఆయ న తన చేతుల మీదుగాశంకుస్థాపన చేశా రు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ స్కీం ద్వారా నీటి సరఫరాకు కావలసిన 4 ఈ ఎ ల్ ఎస్ ఆర్ నీటి నిలువ ట్యాంకులతో 47 కిలోమీటర్ల మేర నూతన పైప్ లైన్ ద్వారా ప్రతి ఇంటికి నూతన నల్ల కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు ఎల్లారెడ్డి నియో జకవర్గానికి 1962 వ సంవత్సరం నుండి ప్రాతినిత్యం వహించిన ఎమ్మెల్యేల సేవల ను గుర్తిస్తూ వారి విగ్రహాలను పెద్ద చెరువు మినీ ట్యాంక్ బంద్ వద్ద ఏర్పాటు చేస్తా మని అన్నారు ఈ కార్యక్రమంలో మునిసి పల్ కమిషనర్ శ్రీహరి రాజు ఎల్లారెడ్డి తాసి ల్దార్ మహేందర్ కుమార్ తదితరులు కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సా యిబాబా మాజీ మునిసిపల్ చైర్మన్ కుడు ముల సత్యనారాయణ మాజీ జెడ్పిటిసి మైనారిటీ నాయకుడు షేక్ గయాజుద్దీన్ సయ్యద్ ఆరిఫ్ ఇంతియాజ్ శ్రీకాంత్ ఫ తియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాగంపేట అంగన్వాడీ కేంద్రంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**-పాల్గొన్న అంగన్వాడీ టీచర్ బీ. సరోజన, అంగన్వాడీ పిల్లలు**

చొప్పదండి /కరీంనగర్,అగస్ట్ 27( అక్షరం న్యూస్ ): చొప్పదండి మండలం లోని రాగంపేట అంగన్వాడీ సెంటర్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరైనారు. పిల్లలు గోపిక గోపికల కృష్ణల వేషధారణ తల్లిదండ్రులకు ఎంతో సంతోషాన్ని చేకూర్చింది పిల్లలు యాక్టివ్ గా ఆకర్షణీయంగా గెంతులు వేసుకుంటూ ఆట పాటలతో డ్యాన్సతో నిమగ్నమైపోయారురాగంపేట అంగన్వాడీ సెంటర్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకకు పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరైనారు పిల్లల గోపిక గోపికల కృష్ణల వేషధారణ తల్లిదండ్రులకు ఎంతో సంతోషాన్ని చేకూర్చింది పిల్లలు యాక్టివ్ గా ఆకర్షణీయంగా గెంతులు వేసుకుంటూ ఆట పాటలతో డ్యాన్సతో నిమగ్నమైపోయారు పిల్లలు ఈ కార్యక్రమానికి అంగన్వాడి టీచర్ సరోజ ఆయా నిజమా కళ శారద లక్ష్మి అభినయ కనకమ్మ రాజేశ్వరి పవన్ సంధ్యారాణి కనకవ్వ హరిత తదితరులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి పిల్లలు,అంగన్వాడి టీచర్ సరోజ, ఆయా నిజమా కళ శారద లక్ష్మి అభినయ కనకమ్మ రాజేశ్వరి, పవన్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

